క్లుప్తంగా

విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేత



పరీక్ష సామగ్రితో విద్యార్థినులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున పరీక్ష సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.పద్మజ పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు



పిల్లలకు టీకాలు వేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: ధర్మవరం పంచాయతీ రామజోగిపేట అంగన్‌వాడీ కేంద్రంలోని ఐదేళ్లలోపు పిల్లలకు సచివాలయం వైద్య ఉద్యోగి కుమారి ఆధ్వర్యంలో శనివారం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త అల్లు జానకమ్మ, ఆశ కార్యకర్తలు మూకళ్ల జయలక్ష్మి, పైల నారాయణమ్మ పాల్గొన్నారు.

మంత్రి ధర్మానకు రైతుల సన్మానం



మంత్రి ధర్మానను సత్కరిస్తున్న రైతులు

గార: ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ముగిసినా ఇంకా రైతుల వద్ద నిల్వలు ఉండిపోవడంతో మంత్రి ధర్మాన ప్రసాదరావు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మిగిలిన ధ్యాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులను ఆదేశించారు. మంత్రి ధర్మాన కృషితో సమస్య పరిష్కారం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను దుశ్శాలువతో శనివారం సత్కరించారు. ధాన్యం కొనుగోళ్లలో చొరవ తీసుకోవడంపై ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన



హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జి.సిగడాం: వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సామంతుల రామారావు సూచించారు. మండల కేంద్రంలో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వాడకంపై శనివారం అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ లేకుండా, మద్యం తాగి వాహనాన్ని నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల ఐదో తేదీన నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు పిలుపునిచ్చారు. చలో ఢీల్లికి మద్దతుగా చిలకపాలెం, ఎచ్చెర్లలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షకులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుర్గాప్రసాద్, నాగార్జున అగ్రికెం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.అశోక్, గోపాలుడు, ఎల్.వరదరాజులు, ఎం.రమణ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం వి డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో శ్రీకాకుళం ఆర్టీసీ 2వ డిపో పరిధిలోని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం 2వ డిపో ఆర్టీసీ బస్సు గ్యారేజ్ ఆవరణలో డిపో మేనేజర్ కె.ఆర్.ఎస్.శర్మ సమక్షంలో 100 ఫస్ట్ ఎయిడ్ కిట్లను కండక్టర్లకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో వి డెంటల్ ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ రాంమోహన్, వెంకటేష్, యూనియన్ ప్రతినిధులు, రమేష్, డి.సి.(ఆయిల్స్), సూరప్పడు భద్రతా - నిఘా విభాగ అధిపతి, సిబ్బంది, డిపో అసిస్టెంట్ మేనేజర్ గంగరాజు, పీఆర్‌వో కె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

‘ఆసరా’తో మహిళలకు ఆత్మగౌరవం

- చంద్రబాబును నమ్మి మోసపోవద్దు
- మంత్రి ధర్మాన ప్రసాదరావు



గార: ఆసరా మూడవ విడత చెక్‌ను అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: మహిళల ఆత్మగౌరవం పెంచేందుకే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఆసరా పథకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అంబటివానిపేట సమీపంలోని సాందీపని స్కూల్ ఆవరణలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన శనివారం ఆసరా మూడవ విడత సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు మరింత ఊతం ఇచ్చేందుకు ఆసరా పథకానికి రూపకల్పన జరిగిందన్నారు. దీని ఉద్దేశాన్ని గ్రహించి మేలు చేసే ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీ మీద నమ్మకం ఉంది.. రానున్న రోజుల్లో మీ అండదండలు ఆయనకు ఉండాలని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాల రద్దుకు కార్యాచరణ రూపొందించి, ఇప్పటికే మూడు విడతల్లో నగదును చెల్లించిన విషయాన్ని గుర్తించాలన్నారు. నిత్యం కుటుంబాన్ని మోసే మహిళలకు అండగా ఉండేందుకు.. వారి బాధ్యతల్లో ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ఆసరా ఉపయోగపడుతోందన్నారు. పురుషులతో సమానంగా రాణించే గ్రామీణ మహిళలకు అన్నగా జగన్ అండగా ఉంటున్నారన్నారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఇబ్బందులున్నా ఇంతపెద్ద ఎత్తున సాయం చేస్తున్న రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదన్నారు. సీఎం జగన్ డబ్బులను వృథా చేస్తున్నారని విపక్షాలు అంటున్నాయని, మీరంతా తిప్పికొట్టాలన్నారు. డబ్బులు దుర్వినియోగం చేస్తున్నారని చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారని, అర్హులైన పేదలకు ఆర్థికంగా చేయూతనివ్వడం, వారి ఆర్థిక స్థితిగతులు పెంచడమన్నది దుర్వినియోగమా అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు పేదలకు డబ్బులు వేయవద్దని చెబుతున్నారని, వారు వస్తే ఈ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. గతంలో ఇదే మాదిరిగా డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చేయలేదని, రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. కనుక వీరిని మరోసారి నమ్మి నిండా మునిగిపోవద్దన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ. 12 వేల కోట్లతో భూమిని కొని 31 లక్షల మందికి పట్టాలిచ్చామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం, యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు,. తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, శ్రీకాకుళం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, నాయకులు బొడ్డేపల్లి పద్మజ, గొలివి వెంకటరమణమూర్తి, బరాటం నాగేశ్వరరావు, పీస శ్రీహరిరావు, గొండు జయరామ్, పీస గోపి, సుగ్గు లక్ష్మీనరసింహాదేవి, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ, సర్పంచ్ గోరు అనిత, యాళ్ల నారాయణమూర్తి, రుప్ప శ్రీనివాసరావు, శిమ్మ ధర్మరాజు, ముద్దాడ గోవిందరావు, కోట రామారావు పాల్గొన్నారు.

స్త్రీశక్తిని చాటేందుకే..



శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): స్త్రీశక్తిని చాటేందుకు, వారికి అన్నివిధాలా అండగా ఉండేందుకు రూపుదిద్దిన పథకమే ‘ఆసరా’ అని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. స్థానిక టౌన్‌హాల్‌లో ఆసరా పథక లబ్ధిదారులతో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లాలికి ఆర్థికంగా భరోసా దక్కేందుకు, స్వయంశక్తి గ్రూపులను మరింత బలోపేతం చేసేందుకు, బ్యాంకర్ల ఒత్తిడి అన్నది రుణాల విషయమై లేకుండా ఉండేందుకు ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అన్ని పథకాలు మహిళల పేరునే ఎందుకు అందిస్తున్నామంటే ఇంటి నిర్వహణలో, పిల్లల పెంపకంలోనూ ఆమె సమర్థనీయ పాత్ర పోషిస్తూ, ఎన్నో త్యాగాలు చేస్తున్నదని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అటువంటి మగువలకు అండగా ఉంటే మరిన్ని మంచి ఫలితాలు సమాజం అందుకోగలదన్నారు. 2014లో ఉన్న సీఎం చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేశారన్నారు. డ్వాక్రా, రైతుల రుణాలను తామే చెల్లిస్తామని చెప్పారు. సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతలుగా ఆసరా రుణాలు చెల్లించారని.. ఇంకా ఒక్క విడతే ఉందని.. దాన్ని కూడా చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే బ్యాంకర్లతో మాట్లాడి డ్వాక్రా రుణాల చెల్లింపుపై సమగ్ర ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగానే చెల్లింపులు చేపట్టిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళలంతా ఈ పథకాల వెనుక ఉద్దేశాన్ని గ్రహించాలని.. మేలు చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎన్నడూ లేని విధంగా శ్రీకాకుళం నగరంలో 15 వేల మందికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. 80 అడుగుల రోడ్డులో టీడీపీ కార్యాలయ భవనం నిర్మించారని.. ఆనాడు ఆ స్థలం తాము పేదల కోసం సేకరించామని చెప్పారు. అయితే అక్కడ చంద్రబాబు తన పార్టీ కార్యాలయం కట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఇవన్నీ మీరు గుర్తించాలన్నారు. మీ ఓటు ద్వారానే మళ్లీ ప్రభుత్వానికి అధికారం అందించి, సంక్షేమ ప్రభుత్వ సారథికి అండగా నిలవాలన్నారు. నిత్యావసర సరకులు ఆంధ్రప్రదేశ్ కంటే చౌకగా ఏ రాష్ట్రంలో దొరుకుతున్నాయో విపక్షం చెప్పాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం, యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్లు మెంటాడ పద్మావతి, పైడిశెట్టి జయంతి, పార్టీ నాయకుడు డాక్టర్ దానేటి శ్రీధర్, చల్లా అలివేలు మంగ, బొడ్డేపల్లి పద్మజ, పొన్నాడ రుషి, సుగుణరెడ్డి, కర్నేని పద్మావతి, విజయ, పట్టణ పార్టీ అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, కోణార్క్ శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, ఖాన్, పిల్లల నీలాద్రి, తెలుగు రమేష్, కన్నా బాబు, శోభన్ పాల్గొన్నారు.

సీఎం జగన్ హయాంలోనే అధిక ఉద్యోగాల కల్పన



సాయికుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే అధిక ఉద్యోగాల నియామకం జరిగిందని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇటీవల వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకమైన పార్టీ విద్యార్థి, సేవాదళ్ విభాగాల మూడు జిల్లాల జోనల్ ఇన్‌చార్జిలు వద్దాది ఫణికుమార్, పిన్నింటి గౌరినాయుడులు నాయకులను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పచ్చిగుళ్ల సాయిరాం, టీకి బ్రహ్మాజీ, కిల్లారి సూర్యనారాయణ, మహంతి సత్యనారాయణ, ముద్దాడ రాజశేఖర్, బవిరి ప్రదీప్, పిట్ట రమణ ఉన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



సూర్యారావుని సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ ఎన్ని సూర్యారావుని బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు స్థానిక రెవెన్యూ వసతి గృహంలో శనివారం సత్కరించారు. సూర్యారావు సేవలను గుర్తించి నాయవాదులు ఆయన్ని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారన్నారన్నారు. బీసీ అడ్వకెట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆగూరు ఉమామహేశరరావు, కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, బీవీ రమణ, కూన అన్నంనాయుడు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన నూతన కార్యవర్గం



జిల్లా జడ్జికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్యవర్గ సభ్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానాను నూతనంగా ఎన్నికైన నాయవాదులు బార్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు శనివారం తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఇతర కార్యవర్గం సభ్యులను ఆయన అభినందించారు. జిల్లా కోర్టుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, కార్యదర్శి ఎన్.చిన్నారావు, క్రీడల కార్యదర్శి జి.భాస్కరరావు, ఎం.భవానీప్రసాద్, వి.హరిప్రియ తదితరులు ఉన్నారు.

కుశాలపురంలో అఖండ భజన కార్యక్రమం



భజన చేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం గ్రామంలోని రామాలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా శనివారం అఖండ భజన కార్యక్రమం జరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భజన బృందాలు హాజరై గీతాలు ఆలపించారు. అనంతరం ఆలయంలో పూజలు జరిగాయి. కేశవరావుపేట రామాలయంలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు, అన్న సమరాధన జరిగింది.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

లావేరు: కొత్తకోట, అదపాక, గుమడాం, లావేరు-1, వెంకటాపురం, లింగాలవలస సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాడిపశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను శనివారం వేశారు. ఉచితంగా టీకాలు వేస్తున్నామని.. పాడి రైతులు విధిగా వారి పశువులకు వేయించాలని సిబ్బంది సూచించారు.

పరీక్షలు బాగా రాయండి



మాట్లాడుతున్న గ్రేసి

శ్రీకాకుళం రూరల్: పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని శ్రీకాకుళం డీసీవో గ్రేసి అన్నారు. పెదపాడు పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాలయంలో చదువుతున్న పదో తరగతి విద్యాలతో శనివారం మాట్లాడారు. మూడో తేదీ నుంచి జరగనున్న పబ్లిక్ పరీక్షలను ఒత్తిడికి గురికాకుండా రాయాలని సూచించారు. ప్రిన్సిపాల్ యశోధలక్ష్మి ఉన్నారు.

రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న దృశ్యం

లావేరు: ఇజ్జాడపాలెం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో శనివారం ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లుకలాపు అప్పలనాయుడు, గొర్లె రామినాయుడు, శివాంగం నాగరాజు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.

రైతుల కోసం ఆలోచించే వ్యక్తి నర్సింగరావు



నర్సింగరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ధర్మాన

గార: దివంగత ఎమ్మెల్సీ గొండు నర్సింగరావు రైతుల కోసం ఆలోచించే వ్యక్తని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు కొనియాడారు. నర్సింగరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా అంపోలు గ్రామంలోని నర్సింగరావు ఘాట్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కూడా నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సింగరావు కుమారులు గొండు కృష్ణమూర్తి, వాసుదేవరావు. ఎంపీపీ గొండు రఘురామ్, ఎంపీటీసీ సభ్యులు పొదిలాపు రామజోగి, ముద్దాడ గోవిందరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

రణస్థలం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా యువ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో లావేరు మండలానికి చెందిన పార్టీ యువ నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఎన్నికల మాదిరిగానే గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులనే తారతమ్యం లేకుండా సీఎం జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు సైనికుల్లా పని చేయాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ సర్కార్ ప్రజా ప్రభుత్వమనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. పేదల కోసం జగనన్న కాలనీలు, రైతు సంక్షేమం కోసం ఆర్‌బీకేలు, గ్రామ స్వరాజ్య పాలన కోసం గ్రామ సచివాలయలు, పాడిపశువుల అభివృద్ధి కోసం జగనన్న పాల వెల్లువ కేంద్రాలు, ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మరలించేందుకు టీడీపీ నాయకులు కుట్ర రాజకీయాలు చేస్తున్నారని.. వాటిని పక్కా ఆధారాలతో తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కంది సురేంద్రనాథ్ (నాని), లావేరు మండలం యువ నాయకులు లంకలపల్లి గోపి, లుకలాపు అనిల్‌కుమార్, పెదనాయిని చిట్టిబాబు, బాలి శ్రీనివాస నాయుడు, బొంతు యల్లంనాయుడు, ఇనపకుర్తి సతీష్, దొండపాటి శివకుమార్, శాంతాటి భాస్కరరావు, పెయ్యిల లక్ష్మణరావు, యాగాటి ఆదినారాయణ, ఈసర్ల శివ, బగ్గు హరిబాబు, సంచాన సత్యనారాయణ, కిల్లారి మధు పాల్గొన్నారు.

సక్రమంగా సమగ్ర భూ సర్వే



మాట్లాడుతున్న వేణుగోపాలరావు

జి.సిగడాం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్న సమగ్ర భూసర్వేను సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సూచించారు. భూ సర్వే చేస్తున్న సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సచివాలయాల సర్వేయర్లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే సమయంలో తప్పని సరిగా సంబంధిత రైతు భూమిపై ఉండి హక్కులను చూపించాలని కోరారు. కప్పరాం, జగన్నాథపురం, నాయుడు వలస, ఆనందపురం, నర్సిహంపురం గ్రామాల్లో సర్వే పూర్తి చేసి పట్టాలను పంపిణీ చేశామన్నారు. ఎందువ, జాడ, మధుపాం, ముషినివలస, పాలఖండ్యాం, అబోతులపేట, గేదెలపేట, వెంకయ్యపేట, చంద్రయ్యపేట, గంగువారి సిగడాం, వెలగాడ, గంగన్నదొరపాలెం, టంకాల దిగ్గువలస గ్రామాల్లో భూ సర్వే శరవేగంతో జరుగుతోందన్నారు. సర్వేకు రైతులు సహకరించాలన్నారు. భూ సర్వే విభాగం డిప్యూటీ తహసీల్దార్ బి.హనుమంతురావు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్.ఎస్ నిర్మల, సర్వేయర్లు కృష్ణారావు, మొయ్యి ఈశ్వరరావు, ఆర్ఐ రామచంద్రరావు పాల్గొన్నారు.

మంత్రి ధర్మానను కలిసిన టిడ్కో చైర్మన్



మంత్రి ధర్మానను సత్కరిస్తున్న టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

శ్రీకాకుళం రూరల్: రెవెన్యూ శాఖమంత్రి ధర్మాన ప్రసాదరావును ఏపీ టిడ్కో చైర్మన్ జెమ్మాన ప్రసన్నకుమార్ పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ.. ఈ నెల మూడో వారంలో టిడ్కో ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

ఆరోగ్యంపై దృష్టిసారించాలి



రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

జి.సిగడాం: వేసవి నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని స్థానిక వైద్యాధికారిణి పొన్నాడ హరితాశ్రీ సూచించారు. 24 గంటల ఆరోగ్య కేంద్రంలో శనివారం రోగులకు వైద్య పరీక్షలు చేసి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంతవైద్య సేవలను కూడా అందిస్తున్నామని.. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిసెంట్లు పేడాడ సత్తెరాజు, చంద్రశేఖర్ ఉన్నారు.

‘ఉపాధి’ సిబ్బందికి ఎమ్మెల్యే అభినందనలు

రణస్థలం: రాష్ట్రస్థాయిలో రణస్థలం పేరును నిలబెట్టిన ఉపాధి హామీ పథకం సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రస్థాయిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం అమలులో రణస్థలం మండలం ప్రథమ స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యేకు వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏపీవో ఎం.శ్రీనివాసనాయుడు, జేఈ ఎస్.గౌరికృష్ణ ఉన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- బడివానిపేట సచివాలయం పరిధిలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’



ఎచ్చెర్ల క్యాంపస్: మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బడివానిపేట గ్రామ సచివాలయం పరిధిలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. రేషన్ కార్డు వారీగా చేకూరిన లబ్ధికి సంబంధించిన వివరాలతో కూడిన బ్రోచర్లు అందజేశారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో గతంలో టీడీపీ ప్రభుత్వం అర్హతను పక్కన పెట్టి తమపార్టీ వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలను అందజేసేదన్నారు. ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కులం, మతం, పార్టీ, వర్గం చూడకుండా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమాన్ని చేరువ చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఉరిటి రాజేంద్ర ప్రసాద్, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, విద్యుత్ శాఖ ఏఈ హరికృష్ణ, వెలుగు ఏపీఎం రామ్మూర్తి, నాయకులు, ప్రజా ప్రతినిధులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, మూగి శ్రీరాములు, బల్లాడ జనార్దనరెడ్డి, మాడుగుల మురళీధర్‌బాబా, బోర సాయిరాంరెడ్డి, పైడి త్రిమూర్తులు, కొమర సోమయ్య, దోనెల హరికృష్ణ, మైలపల్లి తాతారావు, పట్టాభి, పోలీస్ పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలవాలి



లావేరు: చిన్నయ్యపేటలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: ఇంటింటా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. చిన్నయ్యపేట గ్రామంలో శనివారం సాయంత్రం ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బుక్‌లెట్‌ను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని.. అయితే అలాంటి పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమం చేరువుతోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ఉపాధ్యక్షుడు గొర్లె సూర్యప్రకాష్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, ఏపీ అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, చిన్నయ్యపేట పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు, మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ మీసాల జగన్, నాయకులు లంక రామినాయుడు, రెడ్డి గోపాల్, పెయ్యల లక్ష్మణరావు, తేనేల విద్యాసాగర్, కొన్ని గోపి, ఈవోపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, హౌసింగ్ ఏఈ కె.అప్పలనాయుడు, ఏపీఎం ఎం మాధవీలత పాల్గొన్నారు.